
స్వరాష్ట్రంలో ఆరోగ్య సౌభాగ్యం
వైద్య రంగంలో నూతన అధ్యాయం
ఒకే విద్యా సంవత్సరంలో 8 కొత్త మెడికల్ కాలేజీలు
ఈ నెల 15వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం
ఇది తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైన అరుదైన ఘనత
అందరికీ ఆరోగ్యం.. స్వరాష్ట్రంలో సాకారం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 272, పేజీలు : 10+4 వెల : 6.50







# స్వరాష్ట్రంలో ఆరోగ్య సౌభాగ్యం

## వైద్య రంగంలో నూతన అధ్యాయం

ఒకే విద్యా సంవత్సరంలో 8 కొత్త మెడికల్ కాలేజీలు

ఈ నెల 15వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం

ఇది తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైన అరుదైన ఘనత



గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి దార్శనిక పాలనలో ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రం వడివడిగా పురోగమిస్తోంది. వైద్య, ఆరోగ్య రంగంలో అరవై ఏండ్లలో సాధ్యం కాని అభివృద్ధి ఎనిమిదేండ్లలోనే ఆవిష్కృతం కాగా, జిల్లాకో మెడికల్ కాలేజీ లక్ష్యం సాకారం దిశగా తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోంది.



- రాష్ట్రం ఏర్పడిన తొలి అడుగులోనే నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, మహబూబ్‌నగర్‌లలో నాలుగు కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు
- ఎనిమిదేండ్లలో పన్నెండు కొత్త వైద్య కళాశాలలు ప్రారంభించి రికార్డు సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం
- నాడు సమైక్య రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీలు ఉంటే నేడు స్వరాష్ట్రంలో వాటి సంఖ్య 17కు పెంపు
- ఒక్క ఈ విద్యాసంవత్సరంలోనే 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం దేశంలోనే అరుదైన రికార్డు
- కొత్త వైద్య కళాశాలల్లో నవంబర్ 15 నుంచి మొదలుకానున్న విద్యాబోధన
- తెలంగాణ ఏర్పాటు తర్వాత సొంత నిధులతోనే అన్ని మెడికల్ కాలేజీల ఏర్పాటు
- ఈ ఏడాది నుంచి అదనంగా 1,150 మంది విద్యార్థులకు వైద్య విద్య అభ్యసించే అవకాశం
- స్వరాష్ట్రంలోనే వైద్య విద్య చదివేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు
- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో గతంలో కన్నా 3 రెట్లకుపైగా పెరిగిన ఎంబీబీఎస్ సీట్లు
- మారుమూల ప్రాంతాలకు సైతం చేరువగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
- వచ్చే ఏడాది 9 కొత్త మెడికల్ కాలేజీలు
- ఆ వచ్చే ఏడాది మరో 8 కొత్త మెడికల్ కాలేజీలు

### స్వరాష్ట్రంలో పెరిగిన ప్రభుత్వ మెడికల్ సీట్లు

| విభాగం | 2014 | 2022 |
|---|---|---|
| ఎంబీబీఎస్ | 850 | 2790 |
| పీజీ | 531 | 1122 |
| సూపర్ స్పెషాలిటీ | 76 | 152 |

### కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు


కొత్తగూడెం


నాగర్ కర్నూల్


మహబూబాబాద్


సంగారెడ్డి


రామగుండం


వనపర్తి



జగిత్యాల



మంచిర్యాల

ఉన్నత ప్రమాణాల వైద్య విద్యకు, ఉత్తమమైన వైద్యసేవలకు
నిలయంగా మారిన తెలంగాణ రాష్ట్రం

**అందరికీ ఆరోగ్యం.. స్వరాష్ట్రంలో సాకారం**

వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ
తెలంగాణ ప్రభుత్వం

జారీచేసినవారు : కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-11-2022 బుధవారం సంపుటి: 28 సంచిక: 272, పేజీలు: 8+4 వెల: 6.50



మఠాధిపతి ఆత్మహత్యకేసు: ఇంజినీరింగ్ యువతి అరెస్టు 5లో

నేటి నుంచి లాసెట్ కౌన్సెలింగ్ 7లో




## అంతా గప్‌చుప్

### ముగిసిన ప్రచార పర్వం

ప్రలోభాల నిరోధానికి రంగలోకి దిగిన ప్రత్యేక బృందాలు

3,366 మంది పోలీసులతో పాటు 15 కంపెనీల బలగాలు

298 పోలింగ్ కేంద్రాలు, 2లక్షల 41వేల 855 మంది ఓటర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్1:** మునుగోడు ఉప ఎన్నికను వేడెక్కించిన ప్రచార పర్వం పరిసమాప్తమైంది. పార్టీలు, నేతల వాగ్బాణాలు, విమర్శలు, ప్రతి విమర్శలతో హోరెత్తిన ప్రచార పర్వానికి మంగళవారం సాయంత్రం తెర పడింది. ఇక అసలుసిసలు సమరానికి రంగం సిద్దమైంది. పార్టీలు, నేతలు చేసిన విన్యాసాలకు ముగింపు పలుకుతూ ఓటరు మహాశయుని చేతిలోని పాశు పతాస్త్రం, అత్యంత విలువైన ఓటు హక్కుతో తీర్పును నిక్షిప్తం చేసే సమయం ఆసన్నమైంది. గురువారం (నవంబర్3న) జరగనున్న ≫7

# పలివెల సలసల



పలివెల గ్రామంలో మంగళవారం టిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల దాడి దృశ్యం

## ఉప ఎన్నిక ప్రచారం హింసాత్మకం

ఇరు వర్గాల మధ్య ఘర్షణ.. కర్రలు, రాళ్లతో దాడులు


పలువురు నాయకులు, కార్యకర్తలకు గాయాలు

**ఈటల కాన్వాయ్‌పై రాళ్లదాడి.. పరస్పర దాడుల్లో గాయపడిన పల్లా.. పిఎస్‌లో ఫిర్యాదు చేసిన ఇరువర్గాలు**

**మునుగోడు,నవంబర్1 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలోని పలివెల గ్రామంలో మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో ≫2



దాడిలో గాయపడిన పల్లా, మరొకరు



# వారిద్దరూ దోస్తులే

## ఎన్నికల్లోనే కుస్తీ



మంగళవారం సాయంత్రం నెక్లెస్‌రోడ్డులో రాహుల్ గాంధీ సభకు హాజరైన జనసందోహం

టిఆర్ఎస్, బిజెపి, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయి.. హైదరాబాద్ బహిరంగ సభలో రాహుల్ ఆగ్రహం

జోడో యాత్రను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని వెల్లడి

కార్యక్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు ఖర్గే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్1:** బిజెపిని పార్లమెంట్‌లో టిఆర్ఎస్ ఎన్నోసార్లు సమర్థించిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఎన్నో సందర్భాల్లో టిఆర్ఎస్,బిజెపి కలిసి పనిచేశాయని, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం రెండు పార్టీలు పరసర్పర విమర్శలు చేసుకుంటున్నట్లు నాటకాలాడుతున్నాయని, కెసిఆర్ ఫోన్ చేసిన మరుక్షణమే ప్రధాని మోడీ స్పందిస్తారని, మోడీ లైన్‌లోనే కెసిఆర్ నడుస్తున్నారని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా నెక్లెస్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ రెండు ప్రభుత్వాలు ఎప్పుడూ రైతులకు అండగానిలవలేదని, ఆ ప్రభుత్వాల వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. టిఆర్ఎస్, బిజెపి ఒకదానికొకటి అన్నివిషయాల్లో సహకరించుకుంటున్నాయని మండిపడ్డారు. ఇద్దరు కలిసి డ్రామాలు ఆడుతున్నారని, ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశంలో హింస,ద్వేషాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఇద్దరు,ముగ్గురు పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చే విధంగా కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు.రోడ్లు,ఎయిర్‌పోర్టులు కొంతమంది చేతిలో బందీలుగా ఉన్నాయని, దేశంలో కాలుష్య నగరాల్లో ఢిల్లీ మొదటి స్థానంలో ఉందన్నారు. తెలంగాణాలో ఏడు రోజుల్లో అనేక వర్గాలతో మాట్లాడానని, ఎవరిని కదిలించిన సమస్యలతో కన్నీరు పెడుతున్నారన్నారు. తెలంగాణ రైతుల ≫2



## రాజగోపాల్‌కు ఇసి నుంచి ఊరట

సుశీ ఇన్‌ఫ్రా డబ్బు బదలాయింపుపై ఆధారాల్లేవన్న ఇసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 1:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి తెరపడుతున్న వేళ బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఊరట లభించింది. సుశీ ఇన్ ఫ్రా నుంచి డబ్బుల బదలాయింపుపై ఎలాంటి ఆధారాలు లేవని ఎలక్షన్ కమిషన్ తేల్చి చెప్పింది. రూ. 5 కోట్ల 24లక్షలను వివిధ బ్యాంకు ఖాతాలకు మళ్లించారని టిఆర్ఎస్ తాజాగా ఈసీకి ఫిర్యాదు చేసింది. 'టిఆర్ఎస్ కంప్లయింట్ ఇచ్చింది. కానీ, అందుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఇవ్వలేదు' అని ఎలక్షన్ కమిషన్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఫిర్యాదు నిరాధార ≫2

# ప్రాజెక్టుల వైపు చూడండి



మంగళవారం చండూరురోడ్‌షోలో మంత్రి హరీష్‌రావు

అభివృద్ధి ఏమిటో తెలుస్తుంది..

రాజగోపాల్ స్వార్థం వల్లే ఈ ఉపఎన్నిక.. కొద్ది రోజుల్లో మునుగోడుకు కృష్ణా జలాలు

ప్రజలను పీడిస్తున్న కేంద్రం: రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**చండూరు రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత స్వార్థప్రయోజనాలకు నిలువెత్తు నిదర్శనమే మునుగోడు ఉప ఎన్నిక అని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్‌రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని అంగడిపేటలో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచార రోడ్‌షోలో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో తెలుసునన్నారు. ఆయన కేవలం రూ.18వేల కోట్ల కాంట్రాక్టుల కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మునుగోడు ప్రజలకు అన్యాయం చేశారన్నారు. అందరి మాటలు విన్నారని, ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు కూడా విన్నారని ఏది న్యాయమో, ఏది అన్యాయమో ప్రజలంతా గ్రహించాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రాజగోపాల్‌రెడ్డి ఏ ఒక్క రోజు కూడా మీ గ్రామానికి రాలేదని, ప్రజా సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోనే ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ అదే పదవి కోసం ఎందుకు పోరాడుతున్నాడో ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గురించి కూలంకుషంగా వివరించారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల తాగు, సాగు నీటి కష్టాలు తీర్చేందుకు శివన్నగూడలో చేపట్టిన చర్లగూడ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లో కృష్ణా జలాలు నియోజకవర్గానికి ఇచ్చి తీరుతామన్నారు. రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలే దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు ≫2



మంగళవారం మోర్బీ ప్రమాద బాధితులను ఆసుపత్రికి వెళ్లి పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

## మోర్బీ బ్రిడ్జి ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన ప్రధాని

ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన మోడీ

సహాయక చర్యలపై సమీక్ష

**మోర్బీ:** గుజరాత్‌లోని మోర్బీలో తీగల వంతెన ప్రమాద స్థలాన్ని మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను మోర్బీ ఎస్‌పి కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం మోర్బీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఉన్నారు. ప్రమాదం తనను కలిచివేసిందని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకుంటానని ప్రధాని ≫2

## డిఎవి పాఠశాలకు తాత్కాలిక గుర్తింపు

నింబంధనలు అమలు చేయాలన్న సర్కార్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని డీఏవీ పబ్లిక్ స్కూల్‌కి తాత్కాలిక గుర్తింపును ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జారీ చేశారు. డీఏవీ స్కూల్‌లో ఎల్‌కేజీ చదివి విద్యార్థినిపై పాఠశాల ప్రిన్సిపాల్ కారు డ్రైవర్ లైగింక వేధింపులకు పాల్పడిన నేపథ్యంలో స్కూల్ గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే విద్యా సంవత్సరం మధ్యలో స్కూల్ గుర్తింపు రద్దు చేసి.. అక్కడ చదివే విద్యార్థులను ఇతర పాఠశాలలకు పంపించడంపై స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు.. ≫2

# లెక్కలోకి రాని రూ.49లక్షలు!

మంత్రి జగదీశ్ రెడ్డి సహాయకుడు ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో స్వాధీనం

ఐటి దాడులతో కలకలం

మంత్రిని విచారించే అవకాశం

**హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న తరుణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన తెరాస ముఖ్యనేత మంత్రి జగదీశ్ రెడ్డి వద్ద వ్యక్తిగత సమాయకుడుగా వున్న సర్కారు ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేయడం తీవ్ర కలకలం రేపింది. జగదీశ్ రెడ్డి చాలాకాలంగా ప్రభాకర్ రెడ్డి పిఎగా కొనసాగుతున్నారు. ఇంజినీరింగ్ విభాగం అధికారి అయిన ప్రభాకర్ రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులను కూడా బెట్టారని ఐటి అధికారులకు కొంతకాలం క్రితమే సమాచారం అందిందని తెలుస్తోంది. దీనిపై అన్నికోణాల్లో సమాచారం సేకరించిన ఐటి అధికారులు నల్లగొండ పట్టణంలో వుంటున్న ప్రభాకర్ రెడ్డి ఇంట్లో సోదాలు చేపట్టారు. స్థానిక తిరుమలనగర్‌లో ఉన్న ఆయన నివాసంలో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఐటి అధికారులు సోదాలు నిర్వహించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అర్థరాత్రి సమయంలో ప్రభాకరెడ్డి ఇంట్లో మొత్తం రూ.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఐటీ అధికారులు వెల్లడించారు. స్థిర,చరాస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను సీజ్ చేశారు. అంతకు ముందు ప్రభాకర్‌రెడ్డి మిత్రులను ఐటి అధికారులు విచారించారు. రాత్రి 8గంటల సమయంలో ప్రభాకర్‌రెడ్డి చేరుకున్నారు. ఐటీ అధికారులు ఆయన నుంచి కూడా సమాచారాన్ని సేకరించారు. ప్రభాకర్ రెడ్డి సమక్షంలోనే ఇంట్లో నగదుతో పాటు, పలు కీలక డాక్యుమెంట్లు అధికారులు స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఐటి అధికారులు అన్ని వివరాలతో పాటు, నోటీసును ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసినట్లుగా తెలుస్తోంది.కాగా, ప్రభాకర్‌రెడ్డి స్పందిస్తూ తాను వ్యవసాయం చేస్తానని, పంటపై వచ్చిన ఆదాయం ఆ మొత్తమని వివరణఇచ్చినట్లు సమాచారం, రెండు రెండు రోజుల్లో ఐటీ నోటీసులకు సమాధానం చెబుతానని పేర్కొన్నట్లు తెలిసింది. ప్రభాకర్‌రెడ్డి ఇంటి నుంచి సీజ్ చేసిన ఓ బ్రీఫ్‌కేసును ఐటిఅధికారులు తమ వెంట తీసుకుపోయారు. కాగా సోదాలు జరుగుతున్న సమయంలో స్థానిక పోలీసులను కూడా ఐటి అధికారులు ఇంట్లోకి ≫2



## 8న సంపూర్ణ చంద్రగ్రహణం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఈ ఏడాది చిట్టచివరి గ్రహణం నవంబరు ఎనిమిది కార్తీకపౌర్ణమి రోజున ఏర్పడుతోంది. ఈ ఏడాదిలో ఏర్పడుతున్న రెండో చంద్రగ్రహణం ఇది. సూర్యగ్రహణం ఏర్పడిన 15రోజుల్లోనే ఈగ్రహణం ఏర్పడుతుండటం విశేషం. రెండోచంద్రగ్రహణం భారత్‌తోపాటు ఉత్తర,దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా, ఉత్తరపసిఫిక్, హిందూమహాసముద్రం ప్రాంతాల్లోను కనిపిస్తుంది. ఇటువంటి సంపూర్ణ చంద్రగ్రహణం మూడేళ్ల తర్వాత 2025 మార్చి 14న మళ్లీ వస్తుందని అమెరికా అంతరిక్షపరిశోధన సంస్థ నాసా వెల్లడించింది. చంద్రుడు భూమినీడలోకి వెళ్లి ఈనెల ≫2

## మునుగోడు ప్రజలు పెద్ద మెజారిటీ ఇస్తారు

-బండి సంజయ్



**నాంపల్లి, నవంబర్1 ప్రభాతవార్త:** తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలనను బొందపెట్టే సమయం వచ్చిందని బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీ గెలుస్తాడని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిలు వివేక్ వెంకటస్వామి, జితేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొరలు, భూస్వాముల మీద కొట్లాడే కమ్యూనిస్టులు కెసిఆర్ దొరకు ఎందుకు సపోర్టు చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధికార బలం, డబ్బు బలంతో ప్రజలను ప్రలోభపెట్టి గెలవాలని చూసు_న్నారని వారు ఆరోపించారు. ఈ ఉప ఎన్నికల్లో నియంత్త కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకకు ప్రజలు గుణపాఠం చెప్పాలని, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నవంబర్ 3న మునుగోడు ప్రజలు ఓటు హక్కు ద్వారా కెసిఆర్‌కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

